పనులు వేగవంతం చేయాలి

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్: సీఎం పర్యటన నేపథ్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం శివారు బందం రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులతోపాటు పలు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధుల కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.9,17,000 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 20 మంది లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రంజిత్, రవి, శ్రీను, మురళి, జనార్దన్, రాజు, యాస వెంకట్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పాటుపడాలి

ఉపాధ్యాయులు విద్యాబివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్టీయూ తెలంగాణ డైరీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి రంజాన్, ఉపాధ్యాయులు, బీఆర్‌ఎస్ నాయకులు వెంకన్న,రవి, రాజు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట: ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన చైర్మన్‌గా బొల్లం రమేష్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంగళవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆలయాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నూతన ధర్మకర్తల సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టేకుల సుశీల యాదగిరిరెడ్డి, మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్, బీఆర్‌ఎస్ మండల కమిటి అధ్యక్షుడు మైదం దేవేందర్, మెరుగు శంకర్, మధుసూదన్‌రెడ్డి, కర్ల నాగన్న, జగదీశ్వర్, శ్రీనివాస్, ఈఓ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మెడల్ అందజేత

తొర్రూరు: రక్తదాన శిబిరాల నిర్వహణలో తొర్రూరు కేంద్రంగా 1996నుంచి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న పట్టణ వాసి డాక్టర్ సోమేశ్వర్‌రావు రక్తదాతగా గుర్తింపు పొందాడు. ఆయన సేవలను గుర్తించిన రెడ్‌క్రాస్ సొసైటీ మంగళవారం హన్మకొండలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నారు. మంత్రి దయాకర్‌రావు అభినందించారు.

తెగుళ్ల నివారణపై అవగాహన



డోర్నకల్: డోర్నకల్, గార్ల మండలాల సరిహద్దు రాముతండా శివారులోని మిరప తోటలలో మంగళవారం తెగుళ్ల, నివారణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గుగులోత్ అర్జున్ సాగు చేసిన మిరపతోటలో సాగర్ సీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల ఎంపిక, తెగుళ్లు, అధిక దిగుబడులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాగర్ సీడ్స్ ప్రతినిధులు ఆర్. శ్రీనివాసరెడ్డి, మురళి, మహేందర్‌రెడ్డి, మధు, భీముడు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

మరిపెడ రూరల్: నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని బీఆర్‌ఎస్ పార్టీ యువనేత, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. ఎల్లంపేట బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు రవిచంద్రను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఉప్పల సోమయ్య, ఉపాధ్యక్షుడు సత్యం, పట్టణ అధ్యక్షుడు యాదగిరి, పట్టణ ఉపాధ్యక్షుడు మునేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

15 మంది పోటీ

నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి 15మంది పోటీ పడటంతో ఎంపిక పార్టీ నాయకులకు తలనొప్పిగా మారింది. మండల కేంద్రంలో మంగళవారం అధ్యక్ష పదవి ఎంపిక కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. అధ్యక్ష పదవికి ఎస్టీ కేటగిరి నుంచి 7గురు పోటీపడగా వివిధ కులాల నుంచి 8మంది పోటీ పడుతున్నారు. ఎస్టీలు అధికంగా ఉన్న మండలంలో ఇప్పటి వరకు ఎస్టీ కేటగిరి నుంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి దక్కలేదని ఎస్టీల వాదన. సమావేశంలో అందరి అభిప్రాయాలను తీసుకున్న జిల్లా, మండల నాయకులు జిల్లా నాయకులతోపాటు టీపీసీసీ అధ్యక్షులతో మాట్లాడి ఎంపిక జరుగుతుందని నాయకులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నేలుట్ల భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో విద్యారంగ సమస్యలపై డీఈఓ రామారావుకు డీటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కృష్ణమూర్తి, నరేందర్, నిర్మల, లక్ష్మయ్య, మాధవ్, సుమన్, భీముడు పాల్గొన్నారు.

రిలీఫ్ ఫండ్ అందజేత

చిన్నగూడూరు: ఇటీవలే గ్రానైట్ లారీ ఆటోను ఢీకొని మంగోరిగూడెం గ్రామానికి చెందిన బానోతు సుమన్ మృతి చెందిన విషయం తెలిసిందే. ట్రైబల్ వెల్ఫేర్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఏటూరునాగారం పీఓ, ఐటీడీఏ ద్వారా రూ.25వేలు మంజూరు చేసి మృతుడి భార్య బానోతు దేవి ఖాతాలో జమ అయినట్లు మంగళవారం తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు.

హక్కు పత్రాలు ఇవ్వాలి



బయ్యారం: పోడుభూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతూ పోడుసాగుదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం బయ్యారంలో భారీ ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ నుంచి ప్రారంభమైన ప్రదర్శన బయ్యారంలోని పురవీధుల మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరింది. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గిరిజన, గిరిజనేతర రైతులు నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పోడు సాగుదారుల సంఘం నాయకులు మేకల ఉప్పలయ్య, నారాయణ, లింగయ్య, కొమురయ్య, బుచ్చయ్య, శ్రీను, సుమన్, విష్ణు, వెంకన్న, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



కేసముద్రం: మాట్లాడుతున్న దస్రూనాయక్

కేసముద్రం: ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను, వెంటనే నెరవేర్చాలని పీసీసీ సభ్యులు గుగులోతు దస్రూనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12న మానుకోటకు రానున్న సీఎం కేసీఆర్ ఇప్పటికైనా స్పష్టమైన హామీలను ఇవ్వాలని, ఈప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, తండా వెంకటేశ్వర్లు, ఎండి.ఆయూబ్‌ఖాన్, ఇస్లావత్ చందు, సత్యానందం, సతీష్, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, గోపాల్, లక్ష్మణ్‌నాయక్, వెంకన్న పాల్గొన్నారు.

స్పష్టమైన ప్రకటన చేయాలి

నెహ్రూసెంటర్: ఈనెల 12వ తేదీన మహబూబాబాద్ జిల్లాకు విచ్చేస్తున్న సీఎం కేసీఆర్ పోడు భూముల సమస్య, హక్కుపత్రాల పంపిణీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.మదార్, పార్టీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, పీవైఎల్‌నాయకుడు బట్టు చైతన్య, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు పాల్గొన్నారు.

సీఎం సమాధానం చెప్పాలి

దంతాలపల్లి: మానుకోట దళిత ప్రజలకు దళితబంధు పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయని సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య అన్నారు. ఈనెల 12న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ పర్యటనలో భాగంగా మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మిల్లు డ్రైవర్లకు వేతనాల పెంపు

తొర్రూరు: యాజమాన్యాలతో జరిపిన సుదీర్ఘ చర్చల ఫలితంగా రా రైస్ మిల్లు డ్రైవర్ల వేతనాలు పెరిగాయని రైస్ మిల్ డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో రైస్ మిల్లుల యజమానులతో మిల్లుల డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులు చర్చలు జరిపారు. వేతనాల పెంపుతో పాటు పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం, అదనపు పనికి రూ.600ఇచ్చేలా, ప్రతి ఏడాది దుస్తులు ఆర్థికసాయం, నెలకు 50కిలోల బియ్యం అందించేలా యాజమాన్యాలు అంగీకారం తెలిపాయన్నారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, సంఘం అధ్యక్షుడు వనమాల నాగేశ్వరరావు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల రహస్య సమావేశం

నెల్లికుదురు: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కొంతమంది సర్పంచ్‌లు మంగళవారం రహస్యంగా సమావేశమయ్యారు. ఈసమావేశంలో గ్రామ పంచాయతీ రోజువారి ఖర్చుల భారం మోయలేక ఆందోళన చెందుతున్నట్లు సర్పంచ్‌ల మండల కమిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. గ్రామ పంచాయతీ నిధులను వెంటనే జమచేయాలని లేకుంటే రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కొంతమంది సర్పంచ్‌ల అభిప్రాయం. తొందరపడకుండా ఈనెల 12న మహబూబాబాద్‌కు వస్తున్న సీఎం కేసీఆర్‌కు సర్పంచ్‌ల సమస్యలపై వినతిపత్రం అందజేద్దామని చెర్చించుకున్నారు.

పూడికతీత పనులు

మహబూబాబాద్ రూరల్: ఎస్సారెస్పీ ప్రధాన కాల్వ నుంచి పంటలకు నీరుపారే కాల్వలో పూడిక పేరుకుపోవడంతో దామ్యతండా రైతులు మంగళవారం శ్రమదానం చేపట్టి ఆ కాల్వలో గల పూడిక తీసే పనులను చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సదరు కాల్వకు శాశ్వత పనులు చేపట్టి రైతుల సమస్యలు తీర్చాలని కోరారు.

‘కంటి వెలుగు’లో భాగస్వాములు కావాలి



మరిపెడ: మాట్లాడుతున్న డాక్టర్ రవికుమార్

మరిపెడ: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి గుగులోతు రవికుమార్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో మంగళవారం కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, ఆర్ఐ నందా, డీఎంసీ విజయ, కౌన్సిలర్లు రేఖ లలితవెంకటేశ్వర్లు, సుజాతవెంకన్న, ప్రగతిశ్రీపాల్‌రెడ్డి, బయ్య బిక్షం, పరశురాములు, స్రవంతి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి రైతువేదికలో వైద్యసిబ్బందికి, ఆశకార్యకర్తలకు మంగళవారం కంటి వెలుగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కంటి వెలుగు కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం వైద్యాధికారి కందుకూరి ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ వల్లూరి పద్మ హాజరై మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, రాధాకుమారి, పంచాయతీ కార్యదర్శులు, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికాదు



మరిపెడ: జెండా ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కేసముద్రం: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. బెంగుళూర్‌లో ఈనెల 18నుంచి 22వరకు అఖిల భారత మహాసభల సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్‌నగర్‌లో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుమార్, రాజు, స్వామి, ఐలయ్య, రమేష్ పాల్గొన్నారు.

మరిపెడ: సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కోకన్వీనర్ కాగిత రాంబాబు పిలుపునిచ్చారు. ఈమేరకు మండల కేంద్రంలో ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండావిష్కరణ, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కార్యక్రమంలో నాయకులు బొడ్డు వెంకన్న, కొండయ్య, కృష్ణమూర్తి, సైదులు, బాబు, మురళి, ముత్తయ్య, శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు.

కురవి: సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య ఆధ్వర్యంలో మండలంలోని నేరడ గ్రామంలో సంఘం జెండావిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

లేబర్ కోడ్ రద్దు చేయాలి

డోర్నకల్: కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా అమలు చేస్తున్న లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరస్వామి, సైదులు, రాము, వెంకటేశ్వర్లు, వేణు, సైదులు పాల్గొన్నారు.

‘మహిళలపై పెరుగుతున్న దాడులు’



కేసముద్రం: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

కేసముద్రం: మహబూబాబాద్‌లో ఈనెల 28, 29న జరగనున్న ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 3వ మహాసభల వాల్‌పోస్టర్లను సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు జక్కుల కొమురక్క మాట్లాడుతూ.. సమాజంలో నిత్యం మహిళలపై లైంగిక దాడులు, వేధింపులు, హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. మహిళలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. మానుకోటలో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆమె అన్నారు. స్వరూప, రాజేశ్వరి, స్వరూప, శ్రీలత పాల్గొన్నారు.

గార్ల: పీఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు మారుతి సైదమ్మ పిలుపునిచ్చారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిచ్చమ్మ, జయమ్మ, నీలమ్మ, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: పీఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభల పోస్టర్లను మంగళవారం మండలంలోని గురిమెళ్లలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకే పద్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమణ, మల్లమ్మ, సమ్మక్క, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నల్లజెండాలతో స్వాగతం పలకాలి



మాట్లాడుతున్న రాంచందర్‌రావు

మహబూబాబాద్ అర్బన్: సీఎం కేసీఆర్ ఈనెల 12న నూతన కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వస్తున్న క్రమంలో జిల్లాలో ఉన్న సర్పంచ్‌లు అందరూ నల్లజెండాలతో స్వాగతం పలకాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. మానుకోటలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని వాటిని పరిష్కరించకుండానే సీఎం కేసీఆర్ మానుకోటకు ఎందుకు వస్తున్నారన్నారు. మానుకోటకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన తరువాతనే సీఎం కేసీఆర్ మానుకోట గడ్డపై అడుగుపెట్టాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ మధు, పార్లమెంట్ కోకన్వీనర్ సతీష్, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇందుభారతి, ఉపాధ్యక్షురాలు ఓర్సు పద్మ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రోడ్డును యథావిధిగా కొనసాగించాలని ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నెహ్రూసెంటర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఎదుట వివిధ కాలనీలకు అనుసంధానంగా ఉన్న రోడ్డును యథావిధిగా కొనసాగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగుకుమార్ అన్నారు. సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో రోడ్డును కొనసాగించాలని కోరుతూ.. మంగళవారం ధర్నా చేశారు. కార్యక్రమంలో నవీన్, వెంకన్న, యాకమ్మ, పద్మ, శ్రీకాంత్, సునీత, జయమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇష్టంగా చదవాలి

మరిపెడ రూరల్: విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితేనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని మరిపెడ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు అన్నారు. మరిపెడ మండలం గుండెపుడి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కుడితి ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. విద్యార్థుల అల్పాహారం నిమిత్తం కళాశాల తరఫున రూ.1500 ప్రిన్సిపాల్ పాఠశాలకు అందజేశారు. అధ్యాపకులు వీరస్వామి, చంద్రభాను, కృష్ణ, శంకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందజేయాలి

బయ్యారం: అర్హులందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం బయ్యారంలో పద్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు శ్రీనివాస్, రంగయ్య, కళింగరెడ్డి, రాజు, బిచ్చ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గార్ల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాము, సర్పంచ్ శంకర్ పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ జవాన్‌పై దాడి

కురవి: మండలంలోని మోద్గులగూడెం శివారు బేగావత్ తండాలో సీఆర్‌పీఎఫ్ జవాన్ బేగావత్ గోపాల్‌పై అదే తండాకు చెందిన కొందరు వ్యక్తులు కారుతో ఢీకొట్టి దాడి చేసినట్లు బాధితుడు మంగళవారం తెలిపారు. తండాలో భూపంచాయతీ నేపథ్యంలో అదే తండాకు చెందిన నరేష్‌తోపాటు మరికొందరు కలిసి తండా సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వ వద్ద కారుతో ఢీకొట్టినట్లు బాధితుడు తెలిపారు. గోపాల్‌ను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. సీరోలు ఎస్సై నరేష్‌ను వివరణ కోరగా తనకు విషయం తెలియదని తెలిపారు.

హిందీభాషా దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపరిధిలో శనిగపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ హిందీ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు హిందీలో వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎండి.రంజాన్‌అలీ, ఉపాధ్యాయులు వీరస్వామి, కవిత, వెంకటరమణ, జ్యోతి పాల్గొన్నారు.

యూనిఫాంల అందజేత

గార్ల: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గార్ల మండలం చిన్నకిష్టాపురం పంచాయతీకి చెందిన యువకులకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న మంగళవారం కబడ్డీ యూనిఫాంలతోపాటు, నగదు రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ప్రభుత్వం సైతం ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన యువకులు ట్రోఫీతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

తొర్రూరు: క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని గుర్తూరు సర్పంచ్ మోత్కూరి రవీంద్రాచారి అన్నారు. మంగళవారం మండలంలోని గుర్తూరు గ్రామ ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు రూ.12వేల విలువ చేసే క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, ఎంపీటీసీ మేరుగు మాధవి, ఎస్‌ఎంసీ చైర్మన్ పంజాల శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంతో మాట్లాడే అవకాశం కల్పించాలి

కొత్తగూడ: ఆదివాసీ గిరిజన ప్రాంతాల పరిస్థితిపై సీఎం కేసీఆర్‌కు విన్నవించే అవకాశం అధికారులు కల్పించాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తాటి సునీల్, మంగయ్య, నర్సింగరావు, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

సౌకర్యాల పరిశీలన

గార్ల: గార్లలో ఈనెల 18నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ముల్కనూరు పీహెచ్‌సీ డాక్టర్ అవినాష్ తెలిపారు. ఈమేరకు మంగళవారం గార్ల హైస్కూల్లో అదనపు తరగతి గదుల కోసం నూతనంగా నిర్మించిన భవనంలో కనీస సౌకర్యాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపాన్ని పూర్తి చేయాలి

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపంను అసంపూర్తిగా వదిలేశారని దానిని పూర్తి చేయాలని తెలంగాణ అమరవీరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జేవీ.నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

సంతాపం

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన భాగం చిట్టెమ్మ(88) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భాగం ధర్మయ్య సతీమణి చిట్టెమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున మృతి చెందింది. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, సర్పంచ్ నున్నా జయలక్ష్మిజగన్, నాయకులు సత్యనారాయణ, చంద్రం, అంజయ్య, తదితరులు నివాళులర్పించారు.

సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ



మహబూబాబాద్ అర్బన్: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ రామారావు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఈఓ పి.రామారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోగ నవత, జిల్లా ఉపాధ్యక్షులు నరహరి, కోశాధికారి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూపీపీటీ క్యాలెండర్..

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం(ఆర్‌యూపీపీటీ టీఎస్) క్యాలెండర్‌ను పాఠశాల హెచ్‌ఎం రెహమాన్ మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు సతీష్ కుమార్, సోనీ, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సత్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు డాక్టర్ భూక్య మురళీనాయక్, చుక్కల ఉదయ్‌చందర్, ఘనపురపు అంజయ్య అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి నివాసంలో మహబూబాబాద్ మండల, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల కోసం మంగళవారం నామినేషన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీకి 16 మంది, అర్బన్ కాంగ్రెస్ పార్టీకి 10 మంది నామినేషన్లు దాఖలు చేశారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, అర్బన్ అధ్యక్షుడు పోతురాజు రాజు, నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



మహబూబాబాద్ రూరల్: మానుకోట పట్టణంలో త్వరలో చేపట్టబోయే బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు సంబంధించిన కరపత్రాలను స్థానిక వీర బ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాటిపాముల నర్సింహమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫరీద్, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మార్నేని వెంకన్న, మాలే నాగేశ్వర్‌రావు, గద్దె రవి, పిల్లి సుధాకర్, ఎడ్ల రమేష్, డాక్టర్ డోలి సత్యనారాయణ పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప మాలధారులు

మహబూబాబాద్ రూరల్: అయ్యప్పస్వామి మకరజ్యోతి దర్శనానికి జిల్లా కేంద్రం నుంచి 150 మంది అయ్యప్పస్వామి దీక్ష స్వీకరించిన స్వాములు మంగళవారం బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షుడు గద్దె రవి, ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్ నంబూద్రి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడి ధారణ జరిగింది. గురుస్వాములు వాకా మస్తాన్‌రెడ్డి, వెంకన్న, అశోక్, బాలకృష్ణ, రాము వెళ్లారు.

బావిలో పడి రైతు మృతి

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కొత్త కృష్ణారెడ్డి (70)అనే రైతు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం కృష్ణారెడ్డి వ్యవసాయబావి వద్దకు మోటార్ ఆన్ చేయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెళ్లి చూడగా.. బావిలో పడినట్లు అనవాళ్లు కనపడటంతో రెండు మోటార్ల సాయంతో నీటిని తోడి కృష్ణారెడ్డి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య సత్తమ్మ, ఇద్దరు పిల్లల ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మంగీలాల్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

కొత్తగూడ: విద్యుత్ షాక్‌తో ఇంట్లో ఉన్న పత్తి, ఇతర వస్తువులు కాలిన సంఘటన మండలంలోని దుర్గారం గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జంగ నర్సయ్య వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్లాడు. పనులు ముగించుకొని ఇంటికి వచ్చేసరికి పత్తి, ఇతర వస్తువులు మొత్తం కలిపోయాయి. ఈఘటనలో రూ.1.50లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని అమనగల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. నెల్లికుదురు మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన వాంకుడోత్ బాలు, శ్రీను తమ ద్విచక్ర వాహనంపై మంగళవారం రాత్రి ఇంటికి వెళ్తున్నారు. వీరి వాహనం ఎదురుగా వెళ్తున్న ఆటో అమనగల్ గ్రామం దాటుతున్న క్రమంలో ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో వారిద్దరికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.